# సూర్య
15వ వసంతంలోకి

చిత్తూరు జిల్లా / తిరుపతి జిల్లా

శుక్రవారం 5, ఆగస్టు 2022 పేజీలు : 08


## తిరుమలను కమ్మేసిన పొగమంచు...



**తిరుమల మేజర్ న్యూస్ :** తిరుమల పుణ్యక్షేత్రం గురువారం పొగమంచుతో కనువిందు చేసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు మోసారు పాటు వర్షం కురిసింది. వర్షం నిలిచిపోగానే దట్టమైన పొగమంచు తిరుమలను కప్పేసింది. శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులు ఆహ్లాదకర వాతావరణంలో ఉత్సహంగా గడిపారు.





అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరి నారాయణన్

## జిల్లాకు భారీ వర్ష సూచన

- జిల్లా యంత్రాగం అప్రమత్తమై సంసిద్ధంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాకు భారీ వర్ష సూచన కారణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ భారీ వర్షాల ముందస్తు జాగ్రత్తల పై డిఆర్‌ఓ, ఆర్డిఓ లు, మునిసిపల్ కమీషనర్లు, ఇరిగేషన్ ఎస్ ఈ, ఎస్‌పిడిసిఎల్, వ్యవసాయ శాఖ అధికారులు, తహశీల్దార్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సచివాలయం, ఆర్‌డిఓ కార్యాలయాలు, మండల కార్యాలయాల్లో ప్రజల సహాయార్థం 24గంటలు కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 1077 అని, మండల కార్యాలయాల్లోని 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, విఆర్ఓ లు,



విఆర్‌ఎలను అప్రమత్తం చేయాలని తెలిపారు. జిల్లాలో కుప్పం, పలమనేరు డివిజన్, చిత్తూరు డివిజన్ గంగాధరనెల్లూరు మండలం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని

మిగతా 2 లో



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి

### వ్యవసాయ పరిశోధనలు
## గ్రామ స్థాయికి చేరాలి

- కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి
- రైతులకు అందిస్తున్న సేవలను అధికారులు దేవుడిచ్చిన వరంగా భావించాలి : నాగి రెడ్డి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** పెట్టుబడి తగ్గించి ఆదాయం పెంచే విధంగా వ్యవసాయ రంగ పరిశోధనలు గ్రామ స్థాయిలో రైతులకు చేరాలని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. రైతులకు అందిస్తున్న సేవలను అధికారులు దేవుడిచ్చిన వరంగా భావించాలని, రైతులు బోర్ల వద్ద సాగు ప్రత్యామ్నాయ పంటలకు మొగ్గ చూపాలని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ నాగి రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్‌లు రైతు సంఘాల ప్రతినిధులతో, రైతులతో, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మాసం జరిగే వ్యవసాయ మండలి సమావేశాలో అర్థవంతమైన చర్చలు జరిపి రైతుల అవసరాలను గుర్తించి వ్యవసాయ మిషన్‌కు నివేదించాలన్నారు. వ్యవసాయ మిషన్‌కు చైర్మన్‌గా సీఎం వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి ఉన్నారని, వైస్ చైర్మన్‌గా నాగిరెడ్డి క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను గుర్తించి రైతులకు అనుకూల జిఓలకు తన వంతు సహాయం చేస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో, సి.హెచ్.సిలలో ఉన్న సౌకర్యాలను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. రైతులు కొన్ని పంటలపై నష్టం వస్తుందని తెలిసినా పంటలు వేస్తుంటారని ఆర్‌బికెలు, శాస్త్రజ్ఞుల సహాయం తీసుకోవాలని సూచించారు. వైస్ చైర్మన్ మాట్లాడుతూ రైతు అన్నవాడు నోరు లేని మనిషని పంట నష్టం వస్తే భాద పడతాడే తప్ప మరేమీ చేయడని అందుకే అధికారులు రైతులకు తోడుగా నిలవాలన్నారు. రాష్ట్రంలో 10,700 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయని,

మిగతా 2 లో



టౌన్ ప్లానింగ్ అధికారితో మాట్లాడుతున్న ఏసీబీ డీఎస్పీ దేవప్రసాద్

### కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్‌లో
## ఏసీబీ సోదాలు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్:** తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగంలో గురువారం సాయంత్రం ఏసీబీ అధికారులు సోదలు నిర్వహించారు. విజయవాడ ముఖ్యమంత్రి కార్యాలయానికి 14400 నంబరుకు తిరుపతి నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారిపై ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులు అందడంతో అధికారులు ఆదేశాల మేరకు ఏసీబీ అధికారులు టౌన్ ప్లానింగ్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులు పరిశీలించినట్లు ఏసీబీ ఏఎస్పి దేవప్రసాద్ తెలిపారు. తిరుపతి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఈ ఏడాది జనవరి నుంచి ప్లానింగ్ సిబ్బంది జాబ్ చాట్ అమలు చేస్తున్నారా లేదా పరిశీలించారు. తర్వాత నగరంలో భవనాలు అనుమతులు ఎన్నెన్ని ఇచ్చారు. ఎన్ని ఇవ్వలేదు వాటికి సంబంధించిన రికార్డులను

మిగతా 2 లో

### రోడ్ల అభివృద్ధికి
## నిధులు ఇవ్వండి

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ఎంపీ గురుమూర్తి భేటీ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాల పరిధిలో రోడ్ల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని తిరుపతి ఎంపీ గురుమూర్తి కోరారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో భేటీ అయ్యి రహదారుల అభివృద్ధి గురించి ఆయన దృష్టికి

మిగతా 2 లో



కేంద్రమంత్రికి రోడ్ల విస్తరణ పై వివరిస్తున్న ఎంపీ గురుమూర్తి



సెల్ఫీ పాయింటును సందర్శించిన కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి

## సెల్ఫీ పాయింట్ ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన కలెక్టర్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్- హర్ ఘర్ తిరంగాలో భాగంగా సెల్ఫీ పాయింట్, ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి. గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లోని ఆవరణలో త్రివర్ణ పతాక సెల్ఫీ పాయింట్‌ను, సమాచార పౌర సంబంధాల శాఖ, టూరిజం శాఖ వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య ఛాయా చిత్రాలను స్వాతంత్ర్య సాధనలో వాటి ప్రాముఖ్యతను వివరించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్‌ఓ శ్రీనివాసులు ఉన్నారు. ఈ ఫోటో ప్రదర్శనను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మన దేశానికి 75 సం. ల స్వాతంత్ర్యం సిద్ధించిన సందర్భంగా భారత, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆగష్టు 1 నుండి 15 వరకు వివిధ కార్యక్రమాలను రూపొందించి ప్రజలలో

మిగతా 2 లో

## ఏసీబీ సోదాలు

*(మొదటి పేజీయి తరువాయి )*

పరిశీలించారు. మిగిలిన రికార్డులు కూడా సోదరులు నిర్వహించి కొన్ని రికార్డులను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే టౌన్ ప్లానింగ్ సర్వే విభాగంలో కూడా కొన్ని రికార్డులను పరిశీలించారు. టౌన్ ప్లానింగ్ ఏసీపీలు బాలసుబ్రహ్మణ్యం, షణ్ముగం గదిలో ఉన్న రికార్డులను పరిశీలించి జిరాక్స్ కాపీలు తీసుకున్నారు. ఓ పక్క ఏసిబి సోదాలు జరుగుతుండగా మిగిలిన విభాగంలో ఉన్న సిబ్బంది ఇళ్లకు వెళ్లిపోవడం జరిగింది. ఇంకా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ సోదా లో తిరుపతి ఏసీబీ డిఎస్పీలు, సిఐలు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినవారిపై చర్యలు తీసుకోండి



పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేస్తున్న తెలుగు యువత, మహిళా నేతలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నేత నారా లోకేష్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన దేవేందర్ రెడ్డి మీద , సోషల్ మీడియాలో రూమర్లు చేస్తున్న వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం కుప్పం నియోజకవర్గ తెలుగు యువత, తెలుగు మహిళా నేతలు, కుప్పం పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి తప్పుడు పోస్టులు పెట్టే వారి పై కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.

## విద్యుత్ శాఖలో సమస్యల పరిష్కారానికి కృషి

**చిత్తూర్ అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సూపర్డెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం చిత్తూరు రూరల్ ఈఈ విద్యుత్ శాఖ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్ శాఖలో రూరల్ డివిజన్లో విద్యుత్ శాఖ ద్వారా తీసుకోవలసిన అభివృద్ధిపై చర్చించామన్నారు. జగనన్న కాలనీలో ఉచితంగా విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. త్వరలో వ్యవసాయ మోటర్‌లకు విద్యుత్ మీటర్లు అమర్చనునట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఈఈ హరిబాబు, ఏడిలు డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ ఈ కృష్ణారెడ్డి

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి



మొక్కలు నాటుతున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** భారత్ కి ఆజాదికా అమృత మహోత్సవం మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం కార్యక్రమంలో భాగంగా గుంట కింద పల్లి గ్రామం లో శ్రీకాళహస్తి నియోజక వర్గం శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణాన్ని పడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కావున ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి ముందు చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.

## వైయస్సార్ పార్టీలో చేరిక

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ కి చెందిన గత 30 సంవత్సరాలుగా టిడిపి పార్టీలో ఉంటూ పార్టీకి ఎంతో నమ్మకమైన వ్యక్తిగా కొనసాగుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిపై గురువారం విజయవాడలో మంత్రి పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ భరత్ సమక్షంలో కడపల్లి పంచాయతీకి చెందిన పిఎంఆర్ రామచంద్ర వైయస్సార్ తీర్థం పుచ్చుకున్నారు. రామచంద్ర మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ రాష్ట్రము చేయనంత అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో చేస్తున్న నమ్మకంతో గురువారం ఆ పార్టీ కండువా కప్పుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాసులు, మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్, దండపాని, సర్పంచ్ ఏవి జయరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మాజీ కౌన్సిలర్ ఉత్త రాజీ శరవణ కుమార్ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని తిరిగి ఇంటికి చేరుకోవడంతో గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శరవణ కుమార్ ఇంటికెళ్లి ఆరోగ్య పరిస్థితిలు స్థితిగతులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయికి చేరాలి

*(మొదటి పేజీయి తరువాయి )*

ఈ సారి దాన్యం 135 లక్షల టన్నులు పంట వస్తే 80 లక్షలు టన్నులు దాన్యం సేకరించి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చెల్లించిందన్నారు. 2021 నుంచి 22 ఆర్థిక సంవత్సరం నీతి అయోగ్ గణాంకాల మేరకు దాన్యం పండించడంలో 20 వ స్థానంలో ఉన్నామని దేశం మొత్తం మీద 25 శాతం మన వద్దే పండిస్తున్నారన్నారు. దీనికి కారణం రైతు భరోసా పిఎం కిసాన్, ఆర్‌బికెల ఏర్పాటు, 9 గంటల ఉచిత విద్యుత్ వంటివి రైతుకు మేలు చేస్తున్నాయన్నారు. రైతులకు శాస్త్ర వేత్తలు దేవుళ్ళు గాను, పరిశోదనాలయాలు దేవాలయాలుగా భావిస్తారని, అందుకే ఏ పంట వేసుకోవాలా అన్న విషయాన్ని క్షేత్ర స్థాయిలో వివరించాలన్నారు. నేటితో వైస్ చైర్మన్‌గా 8 జిల్లాలలో పర్యటించానని ఒక్కొక్క చోట కనీసం 15 మంది రైతులతో, శాస్త్రవేత్తలతో, వ్యవసాయ రంగ అనుబంధ అధికారులతో, మార్క్ ఫెడ్ అధికారులతో సమావేశమై పలు విషయాలను సేకరించడం జరిగిందని సాద్యాసాద్యాలను చైర్మన్‌గా ఉన్న ముఖ్యమంత్రి కి సమర్పించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ రఘునాథ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిని దొరసాని, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాస నాయక్, హార్టి కల్చర్ అధికారి రఘునాథ రెడ్డి, రైతు సంఘాల నాయకులు, మెంబర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైస్ చైర్మన్ నాగిరెడ్డి

# జిల్లాకు భారీ వర్ష సూచన

*(మొదటి పేజీయి తరువాయి )*

ఆర్డిఓలు, తహశీల్దార్లు విపత్తు నిర్వహణలో భాగంగా పంచాయతీరాజ్, ఎస్ పిడిసిఎల్, రేస్కో, ఇరిగేషన్, రూరల్ వాటర్ సప్లై, పిహెచ్ ఇంజినీరింగ్, మున్సిపల్ కమీషనర్లతో సమన్వ యము చేసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. వరదలు సంభవించే అవకాశం ఉన్న ప్రాంతా లలో ప్రజలను అప్రమత్తం చేయాలని, కాజ్‌వే ఓవర్ ఫ్లో కావడం, చెరువు కట్టలు తెగడం వంటివి ఎక్కడైనా జరిగితే ఇరిగేషన్ శాఖ ఎస్‌ఈ తో సమన్వయము చేసుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని, మం డల స్థాయి అధికారులతో సమన్వయము చేసుకుని చెరువులలో నీటి నిల్వలను పరిశీలించాలని డిఆర్‌ఓకు సూచించారు. ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ, పట్టు పరిశ్రమ, ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖల అధికారులు రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు.

# నిధులు ఇవ్వండి

*(మొదటి పేజీయి తరువాయి )*

తీసుకెళ్లారు. పూతలపట్టు నుండి నాయుడుపేట వరకు 6 లేన్ల గా విస్తరింపబడుతున్న జాతీయ రహదారి - 71 లో రామానుజపల్లి కూడలి, అవిలాల క్రాస్, తనపల్లి క్రాస్, దగ్గర నిత్యం రద్దీ ఎక్కువగా ఉంటుందని చెప్పారు. చుట్టూ పక్కల గ్రామాల నుండి తమ వ్యవసాయ ఉత్పత్తులని ఈ మార్గాల ద్వారా తిరుపతి పట్టణానికి చేరవేస్తారని అలాగే నిత్యం వేలసంఖ్యలో విద్యార్థులు ఈ మార్గాల ద్వారా ప్రయాణిస్తారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే రేణిగుంట మండలం కురకాల్వ దగ్గర స్విమ్స్‌కి కేటాయింపబడిన స్థలం ఉండటంతో అక్కడ రిహాబిలిటేషన్ సెంటర్ నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధమయ్యాయనన్నారు. పైన మూడు ప్రదేశాలలో రోడ్డు కమ్ ఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేయాలనీ విన్నవించారు. ఈ రహదారి తిరుపతి పార్లమెంట్ పరిధిలో 57 కి.మి గా ఉందని ఇందులో వివిధ ప్రదేశాలలో 29 కి.మి కు మాత్రమే సర్వీస్ రోడ్ మంజూరు అయ్యిందని, ఈ జాతీయ రహదారిలో భారీ ట్రాఫిక్ ఉండడం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. పూర్తిగా సర్వీస్ రోడ్డు నిర్మించిన యెడల ప్రమాదాలు నివారించవచ్చని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. నాయుడుపేట నుండి అంటే పండ్లూరు, పున్నేపల్లి, కరబల్లవోలు, మనవలి, సగుటూరు గ్రామాలకు వెళ్లే మార్గంలో శిధిలావస్థలో ఉన్న వంతెన అప్ గ్రేడేషన్ కోసం 46 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు చేయడం జరిగినదని చెప్పారు ఈ వంతెన పూర్తయితే సంబంధిత గ్రామాల ప్రజలకు చాలా ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు. అలాగే వెంకటగిరి నియోజకవర్గం పరిధిలో గొడ్డేరు నదిపై నాయుడుపేట నుండి రాపూరు రోడ్ లో 39/4 కి.మీ దగ్గర రూ.5.75 కోట్లతో, వెంకటగిరి నుండి కోడూరు రోడ్ లో గొడ్డేరు నదిపై 7/2 కి.మీ దగ్గర రూ.6.55 కోట్లతో, వెంకటగిరి నుండి కుర్జగుంట రోడ్ లో 3/6 కి.మీ దగ్గర కైవల్య నదిపై రూ.5.3 కోట్లతో, వెంకటగిరి నుండి మోపూరు రోడ్ లో 3/6 కి.మీ దగ్గర గొడ్డేరు నదిపై రూ.5.25 కోట్లతో, బంగారుపేట మీదుగా హస్తకావేరి, నిదిగాళ్లు వెళ్లే మార్గంలో 4 /10 కి.మీ దగ్గర స్థానిక వాగుపై రూ.2.97 కోట్లతో, నిండలి,దగ్గవోలు, పాతనాలపాడు రోడ్డు కి.మీ.0/ 10 వద్ద కైవల్య నదిపై రూ.7.5 కోట్లతో నిండలి వెళ్లే మార్గంలో కైవల్య నదిపై 0/10 కి.మీ దగ్గర 6.98 కోట్లతో సిఆర్‌ఐఎఫ్ నిధులతో ఆర్%డ%బి రోడ్డుపై హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేయడం జరిగిందని తెలియజేసారు. తమిళనాడులోని పలు ప్రాతాలనుంచి ఎంతో ప్రాముఖ్యత కలిగిన శ్రీకాళహస్తి పట్టణానికి అనునిత్యం వేలసంఖ్యలో భక్తులు ప్రయాణిస్తారని, ఈ ప్రాంతంలోని శ్రీ సిటీ పారిశ్రామికవాడ వలన తడ నుంచి శ్రీకాళహస్తి మీదుగా భారీ వాహనాలు ప్రయాణిస్తుంట ాయని ఈ రోడ్డు ప్రమాదకరమైన మలుపులతో ఉంటుందని ఈ రహదారిపై గతంలో కంటే రద్దీ రెట్టింపు అయ్యిందని ట్రాఫిక్ తీవ్రత ఎక్కువైందని ఈ రహదారిని జాతీయ రహదారిగా గుర్తించి త్వరితగతిన రహదారిని విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని అభ్యర్ధించడం జరిగిందని తెలియజేసారు. వీటిపై సానుకూలంగా స్పందించాలని తిరుపతి ఎంపీ గురుమూర్తి తెలియజేశారు.

## సెల్ఫీ పాయింట్ ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన కలెక్టర్

*(మొదటి పేజీయి తరువాయి )*

జాతీయతా భావం పెంపొందే విధంగా ఊరు వాడల జాతీయ జెండాలు ప్రతి ఇంటి పై, దుకాణాలు, కార్యాలయాలు, పరిశ్రమల పరిధిలో ఎగురవేసే విధంగా అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసి, గ్రామ/వార్డు సచివాలయాల వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి అందనున్న జాతీయ జెండాలు తేది 13-15 లలో ప్రజలు ఎగురవేసేలా చర్యలు తీసుకొని హర్ ఘర్ తిరంగా వెబ్ సైట్ నందు నమోదు చేయాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించడం, వారి విగ్రహాలను, ప్రముఖ కట్టడాలను శుభ్రపరిచి అలంకరించడం లాంటి పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. అందరూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ అధికారులతో కలసి సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఉమాపతి, ఎ.డి. అర్కియాలజీ శివ ప్రసాద్, పౌర సంబంధాల అధికారి విజయ సింహా రెడ్డి, సాంఘిక సంక్షేమ అధికారి చెన్నయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దొరసాని, కలెక్టరేట్ పరిపాలనాధికారి జయరాములు తదితరులు పాల్గొన్నారు.



ఫోటో ప్రదర్శన తిలకిస్తున్న కలెక్టర్ అధికారులు



జూడో జట్టు ఎంపిక చేస్తున్న దృశ్యం

## జిల్లా జూడో జట్టు ఎంపిక ప్రారంభం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఖేలో ఇండియా డిస్ట్రిక్ట్ లెవెల్ ఉమెన్ జూడో సెలక్షన్స్ గురువారం తిరుపతి లోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో గౌరవాధ్యక్షులు రాజేష్, చీఫ్ కోచ్ ఉమాశంకర్, కాంప్లెక్స్ ఏ ఓ సయ్యద్, ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి, చంద్రశేఖర్ రాజు, జిల్లా జూడో సంఘం కార్యదర్శి కిరణ్ కుమార్, కోచ్ గోపిలు ప్రారంభించారు. జిల్లా నలు మూలనుండి 80 మంది మహిళా క్రీడాకారులు సెలక్షన్స్‌లో పాల్గొన్నారు. సెలెక్ట్ అయిన క్రీడాకారులు ఈ నెల 13 తేదీన విజయవాడలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. జిల్లా జూడో కోచ్ గోపి పర్యవేక్షణలో జట్టు ఎంపిక జరిగింది. కేరళలో జరిగే సౌత్ జోన్ ఖేలో ఇండియా పోటీల్లో పాల్గొనాలని అంటే రాష్ట్ర స్థాయిలో జరిగే ఖేలో ఇండియా జూడో పోటీలలో మెడల్స్ సాధించాలని గౌరవాధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి తెలిపారు.

## విద్యారంగ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధించవచ్చని ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు విపి సాను అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అధ్వర్యంలో అఖిల భారత జాతా చెన్నై మీదుగా తిరుపతికి చేరుకుంది. గురువారం శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని శ్రీనివాస ఆడిటోరియంలో సభ నిర్వహించడం జరిగింది. సభకు జిల్లా ఉపాధ్యక్షులు రవి అధ్యక్షత వహించగా నాయకులు ప్రసంగించారు. ఈ సంద్భంగా ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు వీపి సాను మాట్లాడుతు విద్యను కాపాడుకుందాం, రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ఐదు జాతాలు 29 రాష్ట్రాలు పర్యటిస్తూ విద్యార్థుల సమస్యలను తెలుసుకుని పోరాటాన్ని రూపొందించే దిశగా జాతా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అశోక్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, మాధవ్, నాయకులు అశోక్, ఉరుకుంద, మహేష్, శ్రేష్ట, హరిత, సునీల్ నాయక్, ప్రవీణ్, పృథ్వి, హరి,గురు, సాయితేజ, భరణి, చేతన్ పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు సొంత భవన వసతి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** బ్రాహ్మణపల్లె గ్రామ సచివాలయ ఉద్యోగులకు అన్నీ వసతులు ఉన్న సొంత భవన నిర్మాణం పూర్తి అయిందని వెదురుకుప్పం వైస్ ఎంపీపీ బట్టే రమణసుబ్రహ్మణ్యం తెలిపారు. రూ. 50 లక్షలతో గ్రామ సచివాలయ భవన నిర్మాణం పూర్తి చేయించామన్నారు. అలాగే రూ. రూ. 21 లక్షలతో రైతు భరోసా కేంద్రం భవన నిర్మాణం పూర్తి చేయించామన్నారు. ఎంపీ విజయసాయిరెడ్డి నిధులు రూ. 8 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ పూర్తి చేశామన్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతో బ్రాహ్మణపల్లెలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. అర్హులైన వారందరికీ నవరత్నాలు అందుతున్నాయని వివరించారు.




ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పంచాయతీ సచివాలయం భవనం

## ఆర్అండ్‌బి ఇన్చార్జి డిఈఈగా చంద్రశేఖర్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** రోడ్లు, భవనాల శాఖ ఇన్చార్జ్ డిఈఈగా చంద్రశేఖర్ పుంగనూరు ఆర్అండ్బి కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మదనపల్లి సబ్ డివిజన్ లో జేఈఈగా పని చేస్తూ బదిలీపై పుంగనూరుకు రావడం జరిగింది. పుంగనూరు ఆర్అండ్‌బి డిఈఈగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పుంగనూరు డివిజన్ పరిధిలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయించి, ఆర్ అండ్‌బీ శాఖకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇన్చార్జి డిఈకి పలువురు కాంట్రాక్టర్లు అభినందనలు తెలిపారు.

# ఎస్వీయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా పద్మనాభం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపాల్‌గా సంస్కృత విభాగ ఆచార్యులు డా.వైస్ ప్రిన్సిపాల్ అయిన ఆచార్య జి పద్మనాభంను నియమిస్తూ ఎస్వీ యూనివర్సిటీ విసి కె రాజారెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయనకు విసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా విసి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కాలేజిని న్యాక్‌కు సర్వసన్నద్ధం చేయాలన్నారు. మంచి ఫలితాలు వచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. రిజిస్ట్రార్ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన అనుభవంతో ఆర్ట్స్ విభాగాన్ని అకడమిక్ రంగంలో ముందుంచాలని కోరారు.



ప్రిన్సిపల్ పద్మనాభంకు నియామక పత్రం అందజేస్తున్న విసి రాజారెడ్డి

అనంతరం ప్రిన్సిపల్ పద్మనాభం మాట్లాడుతూ విసి తనపై నమ్మకంతో వుంచిన ఈ బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు ఆయనను అభినందించారు.

# గర్భిణులకు పౌష్టికాహారం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కేంద్రాల ద్వారా పేద కుటుంబాల్లోని ఆరు నెలల నుంచి ఆరేళ్ల వయసు పిల్లలకు గర్భిణులకు



గర్భిణులు, పిల్లల తల్లులతో మాట్లాడుతున్న ఆవుల అమరేంద్ర

బాలింతలకు పూర్తి పారదర్శకతతో నాణ్యతతో భోజనం ఆహార పదార్థాలను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆవుల అమరేంద్ర అన్నారు. గురువారం స్థానిక 19 వ వార్డు అంగనవాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే భోజన, ఆహార పదార్థాల నాణ్యత పై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు చేపట్టారని కొనియాడారు. కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** ప్రతిసంవత్సరం నిర్వహిస్తున్న విధంగా ఆగష్టు నెల 1వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు ప్రభుత్వం ఆరోగ్య సంస్థల ద్వారా నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు ఈ సంవత్సరం వరదయ్యపాలెం మండలంలో శ్రీసిటీ మోండలేజ్ చాక్లెట్ కంపెనీ సహకారంతో, సేవ్ ది చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు రాఘవేంద్ర, ఉదయ్ కుమార్ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేసారు. అనంతరం కువ్వాకుల్లి కారిపాకం ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలుకు అవగాహనా కార్యక్రమం చేపట్టారు. మండలంలోని కువ్వాకుల్లి కారిపాకం సచివాలయంలలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు, తల్లులు వారి కుటుంబ సభ్యులకు తల్లి పాల ప్రముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా మోండలేజ్ చాక్లెట్ కంపెనీ- సేవ్ ది చిల్డ్రన్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ హేమంత్, ప్రాజెక్ట్ సూపెర్వైసర్ కిరణ్ కుమారి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు వచ్చే తల్లి పాలల్లో కొలస్ట్రం అనే ఆంటిబాడీస్ ఉంటాయని ఆ పాలు బిడ్డకు సంజీవని వంటివి, మొదటి వాక్సిన్ అని అంతేకాక 6 నెల్లవరకు బిడ్డకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని ఇంకేమి ఇవ్వకూడదని తెలిపారు. 104 డాక్టర్ గోపి కృష్ణ తల్లి బిడ్డకు పాలివ్వడం వల్ల కొన్నిరకాల వ్యాధులు నుండి రక్షణ లభిస్తుందని తెలిపారు. కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, యెమ్. ఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, 104 సిబ్బంది, గర్భవతులు, తల్లులు మరియు వారి కుటుంబ సభ్యులు, సర్పంచులు, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నారా లోకేష్ బాబు జోలికొస్తే తాట తీస్తాం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు పిలుపు మేరకు, చిత్తూరు పార్లమెంటురి అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని ఆదేశాల మేరకు గురువారం చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో, వైయస్ఆర్ పార్టీ నాయకుడు దేవేందర్ రెడ్డి సోషల్ మీడియా ద్వారా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ, చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా చంద్రగిరి, ఎస్సై.వంశీధర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు



ఎస్సై వంశీధర్‌కు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల అధ్యక్షులు పి.సుబ్రమణ్యం నాయుడు, చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు ఎస్. గౌస్ బాషా, చిత్తూరు పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగపల్లి భాస్కర్, బాల,రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.భాస్కర్ రెడ్డి,చిత్తూరు పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షులు కత్తి సుధా, చిత్తూరు పార్లమెంటరీ తెలుగు యువత కార్యదర్శి హరి రామ్, చంద్రగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, చంద్రగిరి మండల తెలుగు యువత అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి,తిరుపతి మండల తెలుగు యువత అధ్యక్షులు ఆర్.సురేంద్ర నాయుడు, యువత నాయకులు సక్కురి ధనంజయ రెడ్డి,ముని రెడ్డి, మన్మధ కుమార్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సందీప్, రాజశేఖర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం
5, ఆగస్టు 2022

## 21న కాణిపాకం ఆలయంలో
# మహా కుంభాభిషేకం విజయవంతం చేయండి

**- ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి**

**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 21వ తేదీన మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి ఈవో సురేష్ బాబు కోరారు. ఈ సంద ర్భంగా గురువారం కాణిపాకం కార్య నిర్వాహన అధికారి చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ధ్వజస్తంభ కార్యక్రమాన్ని దాతల సహాయంతో దిగ్విజయంగా పూర్తి చేసామన్నారు. ఈనెల 21వ తేదీన కుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలి పారు. కుంభాభిషేకం సందర్భంగా ఆర్జిత సేవలను 21వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్టు తెలి పారు. 21వ తేదీన ఉదయం 11:30 గంటల నుంచి 12:30 గంటల వరకు యధావిధిగా దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఈనెల 10వ తేదీన కలెక్టర్ ఆదేశాల మేరకు సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. ఉభయ దారులు సమావేశానికి హాజ రు కావాలని పిలుపునిచ్చారు. బ్రహ్మోత్సవానికి సంబంధించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. కుంభాభిషేక కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కుంభాభిషేకం బ్రహ్మోత్సవాలకు ఉభయదారులు, గ్రామస్తులు, భక్తులు సహకరించాలని కోరారు. కుంభాభిషేకం నేపథ్యంలో స్వామివారు దీక్షలో ఉంటారు కాబట్టి ఆర్జిత సేవలను నిలిపివేస్తున్నట్టు తెలిపారు. కాణిపాకం ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## నడవలూరులో విద్యాలక్ష్మి అలంకరణలో అమ్మవారు కటాక్షం



లక్ష్మీదేవి విద్యాలక్ష్మిగా మంగళ వాయిద్యాలు నడుమ నడవలూరు గ్రామంలో ఊరేగుతున్న అమ్మవారు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** నడవలూరు గ్రామంలో శ్రీజగన్మంగళ సౌభాగ్య మహాలక్ష్మి 75వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు గ్రామస్తు. ఎనిమిదో రోజైన గురువారం లక్ష్మి దేవి విద్యాలక్ష్మిగా మంగళవాయిద్యాలు నడుమలో గ్రామంలో ఊరేగారు. రామచంద్రాపురం మండలం, నడవలూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీజగన్మంగళ సౌభాగ్య మహాలక్ష్మి 75వ వార్షికోత్సవ మహోత్సవాన్ని నడవలూరు గ్రామ భక్తి బృందం, శ్రీ కోదండరామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారికి మేల్కొపి స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని గ్రామంలో ని మహిళలు భక్తి శ్రద్ధలతో చేపట్టారు. అనంతరం మేళతాళాలు,మంగళవాయిద్యాలు నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉభయదాతలు క్రీస్తు శేషులు నచ్చు రాజశేఖర్ రెడ్డి, నచ్చు శ్రీదేవి జ్ఞాపకార్థం నచ్చి ప్రేమ కుమార్ కుటుంబ సభ్యులు పట్టువస్త్రాలు సమర్పించారు. అన్నమాచార్య ప్రాజెక్టు వారిచే నిర్వహించిన హరికథ, లలిత కచ్చేరి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# అద్దు దాటితే కఠిన చర్యలు

**- సీఐ అంజు యాదవ్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తులను మోసం చేస్తే సహించేది లేదని రాత్రి వేళలో యువకులు అద్దు దాటితే కఠిన చర్యలు తప్పవని. దేవస్థానంలో షాపులు యజమానులు. దళారులు భక్తులను బలవంతంగా కొనుగోలు చేయమని ఇబ్బందులు పెడుతున్నారని వారిపై తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆటో యూనియన్ నాయకులు. డ్రైవర్లు, యజమానులతో శ్రీకాళహస్తి పట్టణం వన్ టౌన్ సిఐ అంజు యదవ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు లైసెన్స్ లేనటువంటి 300 ఆటోలును గుర్తించి ఆటో యజమానులుపై ఫైన్ వేయడం జరిగింది. ఈసందర్భంగా సిఐ అంజు యాదవ్ మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలును అతి వేగంగా నడిపితే ఆటోను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలుకు సరైన అనుమతి పత్రాలు లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ లు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రాత్రిపూట 11 గంటలు దాటిన తర్వాత ఎవరు నాలుగు మాడ విధులులో దుకాణాలు పెట్టవద్దు అంటూ దుకాణదారులు విజ్ఞప్తి చేశారు, యువత మద్యం మత్తులో ఈజీ మనీకి అలవాటు పడుతున్నట్లు తనకు సమాచారం అందిందని, అలాంటి వారిపై ప్రత్యేక దృష్టి సారించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని తెలియజేశారు.



సమావేశంలో శ్రీకాళహస్తి సీఐ అంజు యాదవ్

# వరలక్ష్మి వ్రతం ఏర్పాట్లు పూర్తి

**- దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**



వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లు పరిశీలిస్తున్న దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి వరదరాజుల స్వామి ఆలయం ప్రాంగణంలో శ్రీ వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లును శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలన చేశారు. వరద రాజుల స్వామి ఆలయ ప్రాంగణంలో వర్షం కారణంగా మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆదేశాలు అనుగుణంగా రేకులు షెడ్డును ఏర్పాటు చేశారు. చలువ పందిళ్లు నిర్మించి ఎంత వర్షం వచ్చినా మహిళా భక్తులు ప్రశాంతంగా వరలక్ష్మి వ్రతం నోచుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మహిళలు సుమారు 5000 మందికి పైగా వరలక్ష్మీ వ్రతం నోచుకోవడానికి వచ్చే అవకాశం ఉండడంతో ఉదయం 6 గంటలు నుంచి వ్రత పూజలను బ్యాచ్ లుగా నిర్వహించే విధంగా తగిన ఏర్పాట్లు చేయించారు. వ్రత పూజ జరిగేప్పుడు మహిళలు వేచి ఉండేందుకు ప్రత్యేకంగా షామియానాలు ఏర్పాటు చేసి కుర్చీలు వేయిస్తున్నారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాలుకు అనుగుణంగా వ్రత నోములు నోచుకునే మహిళలకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తరపున దేవస్థానం తరపున వాయనం అందించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. మహిళలు వరదరాజు స్వామి ప్రాంగణంలో రావడానికి వెళ్లడానికి ప్రత్యేకంగా మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని, ఎంత వర్షం వచ్చినా కూడా మహిళలకు ఇక్కట్లు లేని విధంగా ఏర్పాటు ఉంటాయని ప్రశాంత వాతావరణంలో రెండేళ్లుగా కరోనా వైరస్ కారణంగా నోములు నోచుకోలేక పోయిన మహిళలు కోసం శ్రీకాళహస్తి దేవస్థానం చక్కటి ఏర్పాటు చేస్తుందని మహిళలందరూ విచ్చేసి నోములు నోచుకోని శ్రీమహాలక్ష్మి దేవి అనుగ్రహానికి పాత్రులు కావాలని చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు కోరారు. ఈ పరిశీలనలో ఆలయ డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఏసి మల్లికార్జున్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మాత ఆలయంలో బాలాలయ స్థాపన పూజలు

**- దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం కనకచలం కొండపై వెలసిన శ్రీదుర్గా మాత ఆలయంలో బాలాలయ పూజలు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ పూజాది కార్యక్రమాలుకు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేసి పూజలలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, వేద పండితులు సంకల్ప పూజలు నిర్వహించి, కలశ పూజలు జరిపి, విశేష హోమ పూజలు వేదోయుక్తంగా నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి నిర్వహించి, దూపదీప నైవేద్యాలు నివేదించారు.

ఈ పూజాది కార్యక్రమాలులో దేవస్థానం అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు ఆలయ అధికారులు ఏసి మల్లికార్జున్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్. సబ్ టెంపుల్ ఇంచార్జి లక్ష్మయ్య. సతపతి కుమార్. ఆలయ అర్చకులు నిరంజన్ గురుకుల్, సురేష్ గురుకుల్, అర్ధగిరి, నీలకంఠ గురుకుల్, దక్షిణామూర్తి, తులసి శర్మ, రాకేష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల అలసత్వం తగదు

**- అవినీతిపై ఆర్టీఐ ద్వారా విస్తృత పోరాటం**
**- రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కె. జలపతి**



అధికారులకు సమాచార శాఖ సభ్యులు వినతి

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారులు అలసత్వం తగదని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కార్యదర్శి కె జలపతి అన్నారు. ప్రజలకు ప్రభుత్వ అధికారుల నుంచి ఎదురవుతున్న సమస్యలపై దగ్గరుండి పరిష్కరించేందుకు సమాచార హక్కు చట్టం అనే ఆయుధం ద్వారా ప్రభుత్వ శాఖలో అవినీతి పై విస్తృత పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. గురువారం శాంతిపురంలో నాలుగు మండలాల ఆర్టిఐ అధ్యక్షులు, సభ్యులు సమావేశమయ్యారు. నియోజకవర్గ స్థాయిలో అన్ని శాఖల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో వ్యవహరించాలని మండల సమాచార హక్కు చట్టం అధ్యక్షుడు బి ఎం కుమార్ అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అధికారుల తప్పులను ఎత్తిచూపడమే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం పని చేస్తోందని ఆయన అన్నారు గతంలో ఒక సర్వే నిర్వహించడానికి తాను రెవెన్యూ అధికారులను కోరితే తప్పుగా సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాలుగు మండలాల ఆర్ టి ఐ అధ్యక్షులు సభ్యులు వీరభద్రప్ప, శివ, మురళి, కార్తీక్. శివయ్య. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం వి.ఐ.పి విరామ సమయంలో భారతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సింధు కుటుంబ సభ్యులు వెంకటరమణ, ఎపి సిఐడి ఐజి సునీల్ కుమార్ నాయక్,ప్రభుత్వ విప్ కాపు రామచంద్ర రెడ్డిలు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయక మండపంలో అర్చకులు, అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పీవి సింధు తండ్రి వెంకటరమణ ఆలయం వెలుపుల మీడియతో మాట్లాడుతూ సింధు లండన్ లో కామన్వెల్ ఆడుతుంది. టీంలో సిల్వర్ మెడల్ వచ్చింది. ఈ రోజు నుంచి ఇండివిజువల్ ప్రారంభం అయింది. 8వ ఫైనల్‌లో బంగారు పథకం సాధించాలి స్వామివారిని ప్రార్థించాము.



శ్రీవారి సేవలో ఎపి సిఐడి ఐ జి సునీల్ కుమార్ నాయక్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్ర రెడ్డి, భారతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సింధు కుటుంబ సభ్యులు వెంకటరమణ




సమావేశంలో మాట్లాడుతున్న అభినయ ఆర్ట్స్ వ్యవస్థాపక కార్యదర్శి బి.ఎన్.రెడ్డి, సభ్యులు

## 8 నుంచి మహతిలో జాతీయ స్థాయి నాటక పోటీలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ సౌజన్యంతో అభినయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 6 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు 22 వ వార్షిక జాతీయ స్థాయి పౌరాణిక, సాంఘిక, నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు అభినయ ఆర్ట్స్ వ్యవస్థాపక కార్యదర్శి బీఎన్.రెడ్డి తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ జాతీయ స్థాయి నాటక పోటీలలో 10 పౌరాణిక పద్యనాటకాలు, 11 సాంఘిక నాటికలతో పాటు 109 శాస్త్రీయ జానపద బృంద నృత్యాలు ప్రదర్శన ఉంటుందన్నారు. నాటక పోటీల ప్రారంభ రోజైన 6 వ తేదీన నాటక కళ వికాసానికి కృషి చేస్తున్న 29 మంది సీనియర్ రంగస్థలి కళాకారులను సత్కరించనున్నట్లు తెలిపారు. అనంతరం మబ్బు సూర్యనారాయణరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా బధిర విద్యార్థులకు ఉచితంగా వినికిడి యంత్రాలు అందజేస్తామని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు హనుమ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. 9 రోజుల పాటు అత్యంత వైభవంగా సాగే నాటక, నాటిక, నృత్య ప్రదర్శన పోటీలకు కళాభిమానులు, కళాకారులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అభినయ ఆర్ట్స్ ఉపాధ్యక్షుడు ఎన్.ధర్మయ్య, సభ్యులు సిద్ధేంద్ర, ఇరమునిశేఖర్, జిల్లా కళాకారుల ఐక్య వేదిక అధ్యక్షుడు కొత్తపల్లి మునిరత్నం, రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## వరలక్ష్మీ వ్రతానికి ఏర్పాట్లు పూర్తి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 5న శుక్రవారం జరుగనున్న వరలక్ష్మీ వ్రతానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందుకోసం రంగురంగుల విద్యుత్ దీపాలు, వివిధ రకాల పుష్పాలతో ఆస్థాన మండపాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఉత్సవ శోభ ఉట్టిపడేలా ఆస్థానమండపం, ఆలయ పరిసరాల్లో శోభాయమానంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. అమ్మవారి దర్శనానికి విశేషంగా భక్తులు విచ్చేసే అవకాశం ఉండడంతో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచేశారు. ఈ వ్రతాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఆస్థానమండపంలో శుక్రవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు వరలక్ష్మీవ్రతం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు.

## మంత్రి పెద్దిరెడ్డిపై విమర్శలు చేస్తే ఊరుకోం

### - టీడీపీ నేతలకు వైసిపి దళిత నేతల హెచ్చరిక

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ మచ్చలేని నాయకుడిగా నిలిచిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై, ఆయన కుటుంబంలో టీడీపీ నేతలు విమర్శలు చేయడం దుర్మార్గమని, విమర్శలు మానుకోకుంటే ఊరుకోమని వైఎస్ఆర్సిపి దళిత రాష్ట్ర నేత మల్లారపు మధు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి పి.బాల హెచ్చరించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజకీయంగా పెద్దిరెడ్డిని ఎదుర్కోలేని టీడీపీ నేత నారా లోకేష్ వ్యాపారాలను ఆసరాగా తీసుకొని విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. గత 40 ఏళ్లుగా సోమల మండపంలో శివశక్తి డైరీ ద్వారా సుదూర మండల ప్రాంతాల్లోని రైతులు, రైతు కూలీలకు ఉపాధి కల్పించి ఆదుకుంటున్నారన్నారు. అంతేకాక డైరీ ద్వారా ఉద్యోగాలు కల్పించి వారి జీవన భృతికి తోడ్పడుతున్నారన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ప్రజా సమస్యలు పరిష్కరించడమేకాక ఆధ్యాత్మిక భావాలను పెంపొందించే దశగా ఆలయాలు నిర్మించి ప్రజాదరణ పొందుతున్న ఘనత పెద్దిరెడ్డికే దక్కుతుందన్నారు. చంద్రబాబు మెప్పు కోసం కొందరు టీడీపీ నేతలు మంత్రి పెద్దిరెడ్డిపై విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. మరో సారి పెద్దిరెడ్డిపై, మారి కుటుంబంపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని తగిన గుణపాఠం తప్పని హెచ్చరించారు. ఈ సమావేశంలో గిరిజన సంఘ నేత, విద్యార్థి విభాగం కన్వీనర్ మురే హరి చౌహాన్నాయక్, రాజా నాయక్, చంద్రశేఖర్, సంతోష్ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి దళిత నేతలు

# ఘనంగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ

**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైనకాణిపాకం శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో గురువారం ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ధ్వజస్తంభ దాతలు హైదరాబాద్ వాస్తవ్యులు సుమారు నాలుగు కోట్ల రూపాయలతో దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి, కార్యనిర్వాహణ అధికారి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ప్రారంభించారు. ప్రధాన ఆలయ పుర నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ధ్వజస్తంభాన్ని వేద పండితుల వేద మంత్రాల ఉచ్చరణ నడుమ సాంప్రదాయబద్ధంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భారీ క్రేన్ల సహకారంతో ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేపట్టారు. తెల్లవారి జామునే ధ్వజస్తంభానికి ప్రధాన అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి గణపతి హెూమం నిర్వహించి, శాంతి కలశ పూజలను నిర్వహించి ధ్వజస్తంభానికి పవిత్ర పూజాది కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మాట్లాడుతూ తిరుమల స్థాయిలో కాణిపాకాన్ని అభివృద్ధి చేయడానికి ఎన్నారై దాత ఇచ్చిన నిధులతో కాణిపాకం ప్రధాన ఆలయాన్ని నిర్మించడం జరుగుతుందని నిర్మాణంలో భాగంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన ఆలయాన్ని శాస్త్రోక్తంగా వాస్తు ప్రకారం భారతీయ సంస్కృతి ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా శిల్పకళా సౌందర్యంతో నిర్మిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల కు అన్ని రకాలైన ఏర్పాటను



చేస్తున్నామని, ఉభయ దారుల సహకారంతో అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధ్వజస్తంభ దాతలు హైదరాబాద్ వాస్తవ్యులు నిట్టల మని, కామేశ్వరి, రఘునాథ్, లావణ్య, నిట్టల వంశీ కృష్ణ, నిట్టల లలిత, కిరణ్ మయూ, రాజేశ్వరి, అనసూయ, సుచరిత, సుబ్బలక్ష్మి, పైరాల మండల వైయస్సార్సీపి కన్వీనర్ బుజ్జి రెడ్డి, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి ఆలయ పునర్నిర్మాణ దాతలు గుత్తికొండ శ్రీనివాసరావు, ఆలయ ఉభయదారులు ప్రధాన అర్చకులు వేద పండితులు ఆలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్ష్యం మేరకు పక్కా గృహ నిర్మాణాలు

### - నగర కమిషనర్ డాక్టర్ జె అరుణ

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** నిర్దేశించిన లక్ష్యం మేరకు జగనన్న హౌసింగ్ కాలనీల్లో పక్కా గృహాల నిర్మాణాలు పూర్తిచేయాలని



వార్డు కార్యదర్శులు, హౌసింగ్ అధికారులకు సూచిస్తున్న నగర పాలక కమిషనర్ జె అరుణ

నగర కమిషనర్ డా జె అరుణ వార్డు కార్యదర్శులు, హౌసింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం నగరంలోని 8వ వార్డు సచివాలయాన్ని కమిషనర్ తనిఖీ చేశారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. సిటిజన్ చార్ట్ అమలు పేపర్ అమలు తీరును పరిశీలించి, కార్యదర్శుల భారీగా సమీక్ష నిర్వహించారు. అనంతరం హౌసింగ్ పనితీరులో చివరి వరుసలో ఉన్న వార్డు కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఎందుకు హౌసింగ్ నిర్మాణాలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఇండ్లు మంజూరు చేసిన లబ్ధిదారులకు మెప్మా ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నందున పునాదుల నిర్మాణం వేగంగా పూర్తి చేయించాలన్నారు. ఏ వారం నిర్దేశించుకున్న లక్ష్యాలను ఆ వారమే పూర్తి చేయాలన్నారు. లక్ష్యాలను చేరుకోవడంలో చివరి వరుసలో ఉన్న అమినిటి కార్యదర్శులకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ శ్రీధర్, సీఎంఎం గోపి, వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శవ రాజకీయాలు చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి

### - టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు నియోజకవర్గ అధ్యక్షుడు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కనిష్ట కుమార్తె ఉమామహేశ్వరి ఆత్మహత్య ఘటనపై వైసిపి సోషల్ మీడియా కన్వీనర్, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అసత్యాలతో, అబద్ధాలతో సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుటుంబ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా, ఉమా మహేశ్వరి మరణాన్ని రాజకీయం చేసి స్వర్గీయ నందమూరి తారకరామారావు కుటుంబ ప్రతిష్టకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మనోభావాలకు భంగం కలిగించే విధంగా, అసత్యాలతో ద్వేషాన్ని రగిల్చి, గ్రూపుల మధ్య అశాంతిని రగిల్చి శవ రాజకీయాలకు పాల్పడుతూ వికృతానందం పొందుతున్న విజయసాయిరెడ్డి పై చర్యలు తీసుకోవాలని గురువారం నగరంలోని స్థానిక జిల్లా




సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ప్రభు తేజ

తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభు తేజ డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా చిత్తూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు రాష్ట్ర డిజిపి లేఖ రాయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మధు, సర్దార్, రామకృష్ణ , బాలాజీ, ప్రేమ్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

## నడవలూరులో విద్యాలక్ష్మి అలంకరణలో అమ్మవారు కటాక్షం



లక్ష్మీదేవి విద్యాలక్ష్మిగా మంగళ వాయిద్యాలు నడుమ నడవలూరు గ్రామంలో ఊరేగుతున్న అమ్మవారు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** నడవలూరు గ్రామంలో శ్రీజగన్మంగళ సౌభాగ్య మహాలక్ష్మి 75వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు గ్రామస్తు. ఎనిమిదో రోజైన గురువారం లక్ష్మి దేవి విద్యాలక్షిగా మంగళవాయిద్యాలు నడుమలో గ్రామంలో ఊరేగారు. రామచంద్రాపురం మండలం, నడవలూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీజగన్మంగళ సౌభాగ్య మహాలక్ష్మి 75వ వార్షికోత్సవ మహెూత్సవాన్ని నడవలూరు గ్రామ భక్తి బృందం, శ్రీ కోదండరామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారికి మేల్కొపి స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని గ్రామంలో ని మహిళలు భక్తి శ్రద్ధలతో చేపట్టారు. అనంతరం మేళతాళాలు,మంగళవాయిద్యాలు నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉభయదాతలు క్రీస్తు శేషులు నచ్చు రాజశేఖర్ రెడ్డి, నచ్చు శ్రీదేవి జ్ఞాపకార్థం నచ్చి ప్రేమ కుమార్ కుటుంబ సభ్యులు పట్టువస్త్రాలు సమర్పించారు. అన్నమాచార్య ప్రాజెక్టు వారిచే నిర్వహించిన హరికథ, లలిత కచ్చేరి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే తల్లీ బిడ్డ క్షేమం



మోడల్ అంగన్ వాడి కేంద్రంలో క్యారియర్ బాక్సలని అందజేస్తున్న కౌన్సిలర్ సోము శేఖర్ పి ఇ ఎస్ కమ్యూనిటీ మెడిసిన్ సిబ్బంది

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆగస్టు 1 నుండీ 7 వరకు జరిగే తల్లి పాలు వారోత్సవాలలో బాగంగా మున్సిపల్ పరిధిలోని 20 వ వార్డు రామచంద్ర రోడ్డులో ఉండు మోడల్ అంగన్ వాడి కేంద్రంలో తల్లులకు, గర్భవతులకు, తల్లుల కుటుంబ సభ్యులకు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి అరోగ్య విద్య గురించి పిఇఎస్ కమ్యూనిటీ మెడిసిన్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి 20 వ వార్డు కౌన్సిలర్ సోము శేఖర్ అతిథి గా పాల్గోన్నారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు చాలా ముఖ్యమైనధిగా, పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం వలన పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగడం తో పాటు తల్లీ బిడ్డల మధ్య అనుబంధం పెరుగుతుంది అన్నారు. 6 నెలలు వరకు బిడ్డకు తల్లీ పాలు తప్ప వేరే ఏమి ఇవ్వకుడదని సూచించారు.ఆరు నెలలు తరువాత తల్లిపాలతో తో పాటు అనుబంధ ఆహారాన్ని ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఇ ఎస్ కమ్యూనిటీ మెడిసిన్ హెచ్ ఓ డి డాక్టర్ చిత్ర నాగరాజ్, సిడిపిఓ అరుణ శ్రీ,డాక్టర్ ఫాయే రోస్, డాక్టర్ మౌనా, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ఉషా , ఎమ్ ఎస్ డబ్లు పలని, సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎమ్ కిసాన్ ఇకేవైసీ నమోదు ప్రక్రియను త్వరగా పూర్తీ చేయండి

**– జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ**



ఆర్‌బికేలను సందర్శించి రిజిస్టర్లను తనఖీ చేస్తున్న దృశ్యం

కుప్పం, మేజర్‌న్యూస్: జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ గురువారం కుప్పంలోనీ ఏఎమ్‌సీ భూసార పరీక్ష కేంద్రాన్ని తనకీ చేసారు. పరీక్ష పరికరాలు, రసాయనాల స్థితి గతులను పరిశీలించారు.ఈ నివేదికను గుంటూరు కమిషనరు కు సమర్పించనున్నట్లు తెలిపారు. చెక్కునత్తం, జీ సి పల్లి, ఆర్ బి కే లను సందర్శించి రిజిస్టర్లను తనకీ చేసారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ పి ఎమ్ కిసాన్ ఇ కే వై సీ మరియు ఈ పంట నమోదు ప్రక్రియను త్వరగా పూర్తీ చేయాలనీ సూచించారు. ఎరువులు, పురుగు మందులను సకాలంలో రైతులకు అందజేయాలని సూచించారు. పొలంబడి కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆర్ బి కే సిబ్బందికి సూచించారు. ఆర్ బి కే లలో స్పందన నమోదు చేసి పర్టల్ అప్లోడ్ చేయాలనీ ఏ ఓ ద్వారా పరిష్కరించాలని తెలిపారు. రైతు బరోసా కేంద్రాల సేవలను రైతులు వినియోగించుకోవాలనీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ డీ ఏ అన్నపూర్ణదేవి, వ్యవసాయ అధికారి అమృతా వళ్లు, యామిని, ఔరంగ్, ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి

**పాలసముద్రం, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంగల్‌రాజు కుప్పం సచివాలయాన్ని గురువారం నాడు జిల్లా పంచాయతీ రాజ్ అధికారి లక్ష్మి అకస్మాత్తుగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చడానికి సచివాలయ వ్యవస్థ ఏర్పడిందని కాబట్టి ప్రతి సచివాలయ ఉద్యోగి బాధ్యతతో పనిచేయాలన్నారు . నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తీర్చడానికి ప్రయత్నం చేయాలన్నారు. బయో మెట్రిక్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అదేవిధంగా డ్రెస్ కోడ్ నియమాన్ని కూడా తప్పనిసరిగా పాటించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో రమేష్, పంచాయతీ కార్యదర్శి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు

### ఎమ్మెల్యే వెంకటేగౌడ

**గంగవరం, మేజర్‌న్యూస్:** గడప గడపకు కార్యక్రమంలో కుండపోతగా కురుస్తున్న వర్షంలో సైతం లెక్కడేయకుండా వెళ్లి వాళ్లకి చేకూరిన సంక్షేమాన్ని వివరించి, సంక్షేమ పథకాలకు సంబంధించిన బ్రోకర్లను ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కులామతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి ధేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండల పరిధిలోని మన్నాయనపల్లి, ఎద్దులచెరువు మొరవ, నడింపల్లి గ్రామాలలో మీ గడప వద్దకే.. మీ ఎమ్మెల్యే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన మూడేళ్లలో ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేసిన లబ్దిని తెలియజేస్తూ పత్రాలను అందజేశమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఎంపీపీ వెంకటమణ, కన్వీనర్ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ప్రహ్లాద, జడ్పీటీసీ పార్వతి చంద్రప్ప, గిరిరాజా రెడ్డి,సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడకు హారతులు పడుతున్న మహిళలు

# రెగులర్ ఎమ్మార్వో, ఎంపీడీఓలని నియమించాలని కలెక్టర్‌కి వినతి



కార్యక్రమంలో మాటల్లాడుతున్న సప్తగిరి ప్రసాద్

**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** మండలానికి రెగులర్ ఎమ్మార్వో, ఎంపీడీవో లను నియమించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ జిల్లా కలెక్టర్ కి గురువారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గత రెండు నెలలుగా తసీల్ధార్, ఎంపీడీవోలు లేకపోవడం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇంచార్జ్‌ల పాలనలో పాలన గాడి తప్పిందని పరిపాలన పూర్తిగా స్తంభించిపోయింది. ప్రజలకు సమస్యలు వస్తే చెప్పుకోవడానికి ఏ అధికారి కూడా అందుబాటులో లేదని, ముఖ్యంగా ఎమ్మార్వో లేకపోవడం వలన పాస్ బుక్, అడంగల్, ఆన్ లైన్, సమస్యలను పరిష్కరించడానికి అధికారి లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ఏ సమస్య ప్రస్తావించిన రెగులర్ తసీల్ధార్ వస్తే చేసుకోండి అని సమాధానం చెబుతున్నారని. అదేవిధంగా ఎంపీడీవో లేకపోవడం వలన అభివృద్ధి కార్యక్రమాలను, పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించే నాధుడే లేక పోయారని ప్రస్తుతం ఇంచార్జ్ ఎంపీడీవో కి మూడు బాధ్యతలు అప్పగించడం వలన అతనిపైన భారం ఎక్కువయ్యి ఏ పదవికి న్యాయం చేయలేని పరిస్థితుల్లో ఒత్తిడికి గురవుతున్నారని, దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో వర్షాలు కురిసి పారిశుధ్యం పూర్తిగా లోపించి, పల్లెల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చాల్లే నాధుడు లేకపోవడం విడ్డూరంగా ఉన్నదని, వీటన్నిటిని పర్యవేక్షించే అధికారి లేకపోవడంతో విషజ్వరాలు విజృంభిస్తున్నాయని. అదేవిధంగా పల్లెల్లో వీధి దీపాలు, పారిశుధ్యం, మంచి నీళ్ళు లేక ప్రజలు అల్లాడుతున్నారని, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి తవణం పల్లి మండలానికి పూర్తి స్థాయిలో ఎంపీడీవో, ఎమ్మార్వో ని నియమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలుగుదేశం పార్టీగా జిల్లా కలెక్టర్‌ని ఆయన కోరారు.

## గ్రామసభ లతోనే భూ సమస్యల పరిష్కారం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో నిర్వహించే గ్రామసభలు తోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని పెనుమూరు మండలం తాసిల్దార్ రమణి అన్నారు. గురువారం మండలంలోని కత్తి రెడ్డి పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న తాతి రెడ్డిపల్లి, అమ్మగారిపల్లి గ్రామాలలో రీ భూ సర్వే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే చేసే ముందు భూ రికార్డుల సచ్చీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. బంధించిన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆదినారాయణ, మండల సర్వేర్ గిరి ఆచారి, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరం

**తవణంపల్లె, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో చెన్నై వారి ఎమ్ ఎన్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. పాసత్తి ఏసు ఆధ్వర్యంలో యం ఎన్ కంటి ఆస్పత్రి చెన్నై వారిచే ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 25 మందిని ఆపరేషన్ నిమిత్తం చెన్నై ఎం ఎన్ ఆసుపత్రికి తరలించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోండి

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎస్ఆర్ పురం తాసిల్దార్ షబ్బీర్ భాష అన్నారు గురువారం ఎస్ఆర్ పురం మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆల్ పార్టీ ముఖ్య నాయకులచే అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ షబ్బీర్ భాష మాట్లాడుతూ1-1-2022 సంవత్సరానికి 18 సంవత్సరాల నిండిన ప్రతి యువతీ యువకుడు ఆధార్ అనుసంధానంతో ఓటరు నమోదు చేసుకోవాలి అలాగే గతంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఓటర్ నమోదు చేసుకునేవారు ప్రస్తుతం సంవత్సరానికి నాలుగు సార్లు జనవరి ఏప్రిల్ జూలై అక్టోబర్ నెలలో ఓటరుగా నమోదు చేసుకునే సువర్ణ అవకాశం కల్పించింది ప్రభుత్వం ఈ అవకాశాన్ని యువతీ యువకుల సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు అలాగే భారతదేశంలో ఎక్కడైనా ఒక చోట మాత్రమే ఓటరుగా నమోదు చేసుకోవాలి లేకుంటే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో వీఆర్వో గోవింద్ రెడ్డి, ఎంఈఓ అరుణాచలం, వైసిపి నాయకులు జనార్ధన్ మనీ, బిజెపి నాయకులు జ్యోతి రెడ్డి, టిడిపి నాయకులు మోహన్ నాయుడు బ్రహ్మనాయుడు పాల్గొన్నారు.

# దారి దోపిడీ దొంగల ముఠా అరెస్ట్

## - రూ.11 లక్షల నగదు, మారణాయుధాలు స్వాధీనం
## - ఎస్పీ రిశాంత్ రెడ్డి

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** దారి దోపిడీ చేసే ముఠాకు చెందిన 9 మంది దొంగలను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 11 లక్షల రూపాయల నగదు , మారణాయుధాలు, కారు , రెండు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గురువారం జిల్లా పోలీసు అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. చిత్తూరు టు తచ్చురు 6 లేన్ హైవే రోడ్డు నిర్మాణ పనులను కెసిసి కన్స్ట్రక్షన్ కంపెని పనులు చేపడుతోంది. ఈ కంపెనీ చిత్తూరు నగర సమీపంలోని గంగాధర్ నెల్లూరు మండపంలో ఓ ప్రైవేట్ పాఠశాల వద్ద గదిని అద్దెకు తీసుకుంది. కెసిసి కంపెనీలో పీఆర్వోగా పనిచేస్తున్న జాన్సన్ అనే వ్యక్తి అద్దె గదిలో ఉంటూ ఆఫీస్ కార్యకలాపాలు చూస్తుండేవాడు. చిత్తూరు నగరం కొంగారెడ్డి పల్లి చెందిన పరంధామనాయుడు కుమారుడు భరత్ అనే యువకుడు నిర్వహిస్తున్న ట్రావెల్స్ నుంచి ఓ కారును జాన్సన్ అద్దెకు తీసుకుని ఆఫీస్ కారకలాపాలకు వినియోగిస్తున్నాడు. ఆ కారుకు భరత్ కు చెందిన వ్యక్తి విక్రమ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. భరత్ చెన్నైలోని ఓ కళాశాలలో ఇంజనీరింగ్ కోర్స్ చేస్తున్నాడు. కొంత కాలంగా భరత్ కుటుంబ సభ్యులు అప్పుల పాలు కావడంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో భరత్ కేసిసి కంపెనీ పీఆర్వో జాన్సన్ వద్ద డ్రైవర్గా పనిచేస్తున్న విక్రం ద్వారా ఆ కంపెనీ లావా దేవీలను తెలుసుకున్నాడు. తన స్నేహితులు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 1 వ తేది ఉదయం కేసిసి కన్స్ట్రక్షన్ కంపెని నందు పీఆర్వో జాన్సన్ 12 లక్షల రూపాయల నగదు కారులో తీసుకెళుతున్న విషయాన్ని ముందుగా పసిగట్టి పథకం ప్రకారం గంగాధర్ నెల్లూరు మండలం కాలేపల్లి వద్ద భరత్ తో పాటు తనతో వచ్చిన కొంతమంది జాన్సన్ కారును అడ్డుకున్నారు. కారు అద్దాలను ధ్వంసం చేయడమే కాకుండా జాన్సన్ ను తమ వెంట తెచ్చుకున్న రాడ్లు , కొయ్యలతో విచక్షణ రహితంగా దాడి చేశారు. అనంతరం జాన్సన్ చేతిలో ఉన్న నగదు బ్యాగ్ ను తీసుకుని పరారయ్యారు. తీవ్రగాయాలకు గురైన జాన్సన్ జరిగిన విషయాన్ని గంగాధర నెల్లూరు పోలీసులకు తెలియజేశారు. దీంతో చిత్తూరు డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో తాలూకా సిఐ బాలయ్య ఆధ్వర్యంలో కేసును దర్యాప్తు చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ముందుగా రాబడిన సమాచారం మేరకు గురువారం తెల్లవారుజామున తాలూకా సిఐ బాలయ్య ఆధ్వర్యంలో గంగాధరన్ నెల్లూరు ఎస్ఐ శ్రీనివాసులు, చిత్తూరు తాలూకా ఎస్సై రామకృష్ణ, ఐడి పార్టి సిబ్బంది సుధాకర్, రాజ్ కుమాం, ఇతర సిబ్బందితో చిత్తూరు మండలము, తిరుపతి - బెంగలూరు హైవే రోడ్, చెర్లోపల్లి గ్రామము నకు సమీపంలోని నెమలి కొండ సుబ్రమణ్యస్వామి ఆలయ రోడ్డు నందు ఒక కారు, రెండు మోటారు సైకిళ్ళు నిలపబడి వుండి, అక్కడ 8 మంది వ్యక్తులు, ఒక ఆడ మనిషి అనుమానంగా ఉండడంతో పోలీసులు వారిని విచారించారు . దీంతో వారందరూ పరారవడానికి ప్రయత్నించగా ఎట్టకేలకు పోలీసులు వారిని అదుపులో తీసుకోవడంతో అసలు విషయం బయటపడింది. ఈ నెల ఒకటవ తేదీన గంగాధర నెల్లూరు మండలం, కాలేపల్లి క్రాసు వద్ద కారును అడ్డగించి, అందులో వున్న వ్యక్తి పై దాడి చేసి అతని వద్ద నుండి రు.12 లక్షల నగదును దోపిడీ చేసినట్లుగా వారు పోలీసుల విచారణలో అంగీకరించారు. ఈ కేసులో ప్రథమ ముద్దాయి భరత్, తన తల్లిదండ్రులు అయిన తెజశ్రి, పరందామా నాయుడు, అతడి స్నేహితులు అయిన రూపేష్, సాయి లతో ఒక ముఠా గా ఏర్పడి, భరత్ మరియు అతడి తల్లి దండ్రులచే ఏర్పాటు చేయబడిన వారి కారు డ్రైవరు విక్రం ఇతర యువకుల ద్వారా ఈ దారి దోపిడీ చేశారని పోలీసులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో భరత్, పట్నం పవన్ కుమార్, సందీప్, మురగానిపల్లి పవన్ కుమార్, లవ కుమార్, చరణ్ రాజ్, కృష్ణ , ధన రాజ్ , రూపేష్ లు ఉన్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న వారిని త్వరలో పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు. దారి దోపిడీ కేసును చేదించడంలో విశేష కృషి చేసిన చిత్తూరు నగర డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి, తాలూకా సిఐ బాలయ్య, ఎస్సైలు శ్రీనివాసులు, రామకృష్ణ, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.


దోపిడీకి పాల్పడిన నిందితులను మీడియా ముందు హాజరు పరిచిన పోలీసులు


కోటి రూపాయలు విరాళం అందజేసిన సెల్ కాన్ సి ఎండి గురు

# ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు కోటి విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్ :** సెల్‌కాన్ సంస్థ సిఎండి గురు దంపతులు గురువారం శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు కోటి రూపాయలు విరాళంగా అందించారు. ఇందుకు సంబంధించిన చెక్కును గోకులం విశ్రాంతి భవనంలో ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు.

# 17ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తిరుపతి సమీపంలోని బాలపల్లి రేంజ్ కంగిమడుగు సమీపంలో 17ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు స్వాధీనం చేసుకుంది. టాస్క్ ఫోర్సు ఎస్పీ మేడా సుందరరావు ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ అద్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన టీమ్ గురువారం జొన్నరాతి కుప్ప వైపు కూంబింగ్ చేపట్టింది. కంగిమడుగు సమీపంలో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళ్తూ కనిపించారు. వీరిని హెచ్చరిస్తూ ఆ ప్రదేశానికి సమీపించడంతో వారు దుంగలు పడేసి పారిపోయారు. ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, స్మగ్లర్ల కోసం గాలిస్తున్నారు. టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలతో టాస్క్ ఫోర్స్ సిబ్బంది

# జిల్లాలో ప్రముఖుల పర్యటనలు

## : కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:**
ఈ నెల 5,6 తేదీలలో జిల్లాలో ప్రముఖులు పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. గురువారం రాత్రి నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ క్యాస్ట్ విజయ సంప్ల తిరుమల చేరుకొని సర్వ్యాట్ గెస్ట్ హౌస్‌లో బస చేస్తారు. 5న శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని 9 గంటలకు రోడ్డు మర్గాన చెన్నై తిరుగుప్రయాణం కానున్నారు. ఈ నెల 5న సాయంత్రం డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్, న్యూఢిల్లీ నితీష్ వ్యాస్, సి.ఈ.ఓ., ఆంధ్రప్రదేశ్ ముకేష్ కుమార్ మీనా లు తిరుమల చేరుకొని రాత్రి బస చేస్తారు. 6న ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుపతి మారస సరోవర్ హోటల్ నందు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2023 పై చిత్తూరు, తిరుపతి డి.ఈ.ఓ. లతో, ఈ.ఆర్.ఓలతో, ఈసిఐ అధికారులతో ఉదయం 10.30 గంటలకు సమావేశం అవుతారు. అనంతరం ఉదయం 11.45 గంటలకు ఈ.సి.ఐ.ఎల్. చేరుకొని సి.ఎం.డి., డి.ఈ.ఓ. లతో సమావేశం అవుతారు. మధ్యాహ్నం తిరుగు ప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6 న జాతీయ మానవహక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ అరుణ్ మిశ్రా, మెంబర్లు మహేష్ మిట్టల్ కుమార్, ధ్యానేశ్వర్ మనోహర్ మూలే, జాయింట్ సెక్రటరీ హరీష్ చంద్ర చౌదరీ రాత్రి చేరు కుంటారు. 7న ఉదయం 11 గంటలకు జిల్లా అధికారులతో సమావేశం కానున్నారు. మధ్యాహ్నం తిరుగు ప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. అలాగే ఈ నెల 6 న జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, చైర్మన్ ప్రియాంక్ కనుంగో, మెంబర్ సెక్రటరీ రూపాలీ బెనర్జీ సింగ్ దక్షిణ ప్రాంత రాష్ట్రాల (ఏపి తెలంగాణా, తమిళనాడు, కేరళ,కర్ణాటక, పుదుచ్చేరి, లక్ష దీప్, అండమాన్ నికోబార్) ప్రాంతీయ సమావేశం ఫోక్సో చట్టంపై ఎస్వి మెడికల్ కళాశాల భువన విజయం ఆడిటోరియం నందు ఉదయం 9 గంట లకు సమావేశంలో పాల్గొని, రాత్రి తిరుమల చేరుకొని బస చేస్తారు. 7న ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని రోడ్డుమార్గాన చెన్నై విమానాశ్రయం చేరుకుంటారని తెలిపారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలించిన కమిషనర్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి పరిశీలించారు. స్మార్ట్ సిటీ నిధులతో తిరుమల బైపాస్ రోడ్డులోని మునిసిపల్ పార్క్ వద్ద తాత్కాలిక భవనంలో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్ పనులను కమిషనర్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి గురువారం కమిషనర్ తనిఖీ చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏ విధంగా పనిచేస్తుందనే విషయాలని సాంకేతిక నిపుణులు కమిషనర్ కు వివరించారు. కాగా ఈ సెంటర్ ను త్వరలోనే ప్రారంభించనున్నారు. ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశంలోని 100 స్మార్ట్ సిటీ ల్లో కమాండ్ కంట్రోల్ సెంటర్ లు పనిచేస్తున్నాయని ఎర్రకోట నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటించనున్నారు. ఈ మేరకు పనులు త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదలించారు. ఈ సెంటర్ ద్వారా నగరంలో చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతోంది, పారిశుద్ధ్య కార్మికుల హాజరు, ట్రాఫిక్ నియంత్రణ, యూజర్ చార్జెస్, నీటి సరఫరా విధానం, గాలి కాలుష్య నియంత్రణ, నగరప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం వంటివి ఈ సెంటర్ ద్వారా నిర్వహించనున్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, డి.ఈ. మోహన్, ఏఈ.రాజశేఖర్, సాంకేతిక నిపుణులు రషీద్, సాయి, తదితరులు ఉన్నారు.


ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కమిషనర్

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు
9885404140
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి